20 SEP 2020

SAKSHI

# వైద్యుల సేవలు అభినందనీయం

యానాం: యానాంలో కరోనా విజృంభిస్తున్న తరుణంలో ఎల్జీ కిరణ్‌బేడీ ఆదేశాలతో అత్యవసరంగా వచ్చి కోవిడ్–19 నిర్మూలనలోనూ, దానిని అదుపు చేయడంలోనూ, మరణాల రేటు పెరగకుండా పుదుచ్చేరి నుంచి వచ్చిన వైద్యులు అందించిన సేవలు అభినందనీయమని పలువురు పేర్కొన్నారు. శనివారం పుదుచ్చేరి వైద్యులు డాక్టర్ మదన్, డాక్టర్ శివరామకృష్ణన్ 15 రోజుల పాటు స్థానిక ప్రభుత్వ కోవిడ్ ఆసుపత్రిలో సేవలు అందించి తిరిగి పుదుచ్చేరి వెళుతున్న నేపథ్యంలో స్థానికులు వారిద్దరినీ దుశ్శాలువాతో ఘనంగా సత్కరించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ జీజీహెచ్‌లో కరోనా రోగులకు ఇంటెన్సివ్ కేర్ యూనిట్(ఐసీయూ) అధునాతనంగా ఏర్పాటుచేయడంతోపాటు, ప్రభుత్వం, దాతలు ఇచ్చిన వెంటిలేటర్లను అమర్చడమేకాకుండా డాక్టర్లకు, నర్సులకు వాటిని ఉపయోగించడంలోను శిక్షణ ఇచ్చారని ఆవిధంగా మరణాల రేటు తగ్గించడంలోను కాకినాడకు, ప్రైవేట్ ఆసుపత్రులను ఆశ్రయించకుండా విశేష కృషి చేశారన్నారు. అత్యావసరంగా వినియోగించేందుకు ఇన్నాళ్లు స్టోర్‌లోనే ఉండిపోయిన రెమిడిసివిర్ ఇంజక్షన్‌ను సైతం బయటకు తీయించి ఉపయోగించారన్నారు. ఈ కార్యక్రమంలో చింతా శివ తదితరులు పాల్గొన్నారు.



డాక్టర్ మదన్‌ను సత్కరిస్తున్న దృశ్యం

## కరోనా పరీక్షలు వేగవంతం

### మంత్రి మల్లాడి

యానాం: పుదుచ్చేరి వ్యాప్తంగా ఉన్న నాలుగు రీజియన్‌లైన యానాం, మాహే, కారైకల్, పుదుచ్చేరిల్లో కోవిడ్–19 పరీక్షలు వేగవంతంగా చేస్తున్నామని ఆవిధంగా పాజిటివ్ వచ్చిన రోగులను తక్షణం గుర్తించి ఐసోలేషన్‌వార్డులకు తరలిస్తున్నట్లు పుదుచ్చేరి ఆరోగ్యశాఖ మంత్రి మల్లాడి కృష్ణారావు పేర్కొన్నారు. శనివారం పుదుచ్చేరిలోని పలుచోట్ల పరీక్షలు చేస్తున్న ప్రాంతాలను ఆయన ఆకస్మిక తనిఖీ చేశారు. అనంతరం ఆయన విలేకరులతో మాట్లాడుతూ కోవిడ్ పరీక్షలు చేయించుకోవడానికి ప్రజలు స్వచ్ఛందంగా ముందుకు రావాలని కోరారు. కోవిడ్ ఆసుపత్రుల్లో మౌలిక సదుపాయాల కల్పనకు ఖర్చుకు వెనుకాడటం లేదని అత్యవసరమైన మందులను సైతం అందుబాటులోనికి ఉంచుతున్నామని తెలిపారు.

### కొత్తగా 28 పాజిటివ్ కేసులు

యానాం: నియోజకవర్గ పరిధిలో కరోనా వైరస్ బారిన పడినవారి సంఖ్య శనివారానికి 1471కి చేరుకుంది. కొత్తగా మరో 28 పాజిటివ్ కేసులు నిర్ధారణ అయ్యాయి. ఇప్పటివరకు జీజీహెచ్, మెట్టకూరు హైస్కూల్ లో ఏర్పాటుచేసిన ఐసోలేషన్ వార్డుల్లో 219 మంది, మరో 120 మంది హోమ్ ఐసోలేషన్‌లోను చికిత్సపొందుతున్నారని, 1096 మంది ఆరోగ్యవంతంగా డిశ్చార్జి అయ్యారని ఇప్పటివరకు 36మంది మృతి చెందారని జీజీహెచ్ డీడీ కాశి సత్యనారాయణ తెలిపారు.

## జీజీహెచ్‌లో పనిచేయని ఫోన్

### ఇబ్బందులు పడుతున్న రోగులు

యానాం: యానాం ప్రభుత్వ ఆసుపత్రిలో గత రెండు నెలల నుంచి ల్యాండ్‌లైన్ ఫోన్ పనిచేయక పోవడంతో అత్యవసర సమయాల్లో ప్రజలు ఫోన్ చేసిన సమాధానం రానిపరిస్థితి నెలకొందని పలువురు శనివారం విలేకరుల వద్ద ఆవేదన వ్యక్తం చేశారు. నియోజకవర్గ పరిధిలో కరోనా, తదితర వ్యాధుల వైద్యం కోసం, అంబులెన్స్ కోసం ఎక్కువగా 0884-2321424 నంబర్‌కు ఫోన్ చేస్తున్నారని కాని సమాధానం లేకపోవడంతో ఇబ్బందులు పడుతున్నామని తక్షణం ల్యాండ్‌లైన్ ఫోన్‌ను బాగుచేయించి అందుబాటులోనికి తీసుకురావాలని పలువురు కోరారు.

## పెన్షన్ మంజూరుకు చర్యలు తీసుకోవాలి

యానాం: మున్సిపల్ కార్పొరేషన్‌లోని విశ్రాంత ఉద్యోగులకు గత 8 నెలల నుంచి పెన్షన్ ఇవ్వక పోవడంతో తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నామని పలువురు శనివారం విలేకరుల వద్ద ఆవేదన వ్యక్తం చేశారు. కరోనా కష్టకాలంలో అనారోగ్యసమస్యలు వస్తున్నాయని మందులు తెచ్చుకోవడానికి సైతం ఇబ్బంది పడాల్సివస్తుందన్నారు. తక్షణం ప్రభుత్వం స్పందించి మున్సిపల్ విశ్రాంత ఉద్యోగులకు పెన్షన్‌ను మంజూరుచేసే విధంగా చర్యలు తీసుకోవాలని కోరారు.

ENADU

20 SEP 2020

**యానాం:** మెట్టకూరులోని జవహర్ నవోదయా విద్యాలయంలో 2021-22లో ఆరో తరగతిలో ప్రవేశానికి వచ్చే ఏడాది ఏప్రిల్ 20న ప్రవేశ పరీక్ష నిర్వహిస్తున్నట్లు ప్రిన్సిపల్ అనురాధ తెలిపారు. నవంబరు 30 లోగా ఆన్‌లైన్‌లో దరఖాస్తు చేసుకోవాలని సూచించారు.

## *10 శాతం జనాభాకు కరోనా పరీక్షలు*

**యానాం:** పుదుచ్చేరి వ్యాప్తంగా ఉన్న 15లక్షలు జనాభాలో 1.30లక్షల మందికి కరోనా పరీక్షలు నిర్వహించామని, మరో నాలుగు రోజుల్లో 10 శాతం మందికి పరీక్షలు పూర్తవుతాయని ఆరోగ్యశాఖా మంత్రి మల్లాడి కృష్ణారావు తెలిపారు. ఈ నెల 5 నుంచి రోజూ పరీక్షల సంఖ్య పెంచుతామన్నారు.

### *నిబంధనలు ఉల్లంఘిస్తే జరిమానా*

పుదుచ్చేరి, యానాం ప్రాంతాల్లో కొవిడ్ రోగులు నిబంధనలు ఉల్లంఘిస్తే జరిమానా విధించేలా ఎపిడమిక్ డిసీజ్ రెగ్యులేషన్ చట్టంలో సవరణలు చేసినట్లు కలెక్టరు డాక్టర్ టి.అరుణ్ తెలిపారు. హోం క్వారెంటైన్‌లో ఉన్నవారు నిబంధనలు అతిక్రమిస్తే రూ.500, హోం ఐసోలేషన్‌లో ఉన్నవారు ఉల్లంఘిస్తే రూ.1000 జరిమానా విధించేలా ఉత్తర్వులు జారీ చేసినట్లు చెప్పారు.

20 SEP 2020

ANDHRA JYOTHI

## విశ్రాంత సిబ్బందికి పింఛన్ ఇవ్వండి

యానాం, సెప్టెంబరు 19: మునిసిపల్ కార్పొరేషన్‌లో పనిచేసి ఉద్యోగ విరమణ చేసిన వారికి గత ఎనిమిది నెలలుగా పింఛను ఇవ్వకపోవడం దారుణమని, వెంటనే మంజూరుచేయాలని పలువురు కోరారు. శనివారం వారు విలేకరులతో మాట్లాడుతూ కరోనా విపత్కర పరిస్థితుల్లో జీవనభృతి లేక అల్లాడుతున్నామని, అనారోగ్య సమస్యలతో బాధపడుతున్నామని వాపోయారు. ప్రభుత్వం వెంటనే స్పందించి తమ కష్టాలను తీర్చాలని కోరారు.

### కొవిడ్ బాధితులు 1,471 మంది

యానాంలో కరోనా బాధితుల సంఖ్య పెరుగుతూనే ఉంది. నియోజకవర్గవ్యాప్తంగా శనివారం నాటికి 1,471మందికి పాజిటివ్ సోకింది. కొత్తగా 28మందికి వైరస్ నిర్ధారణ అయ్యిందని అధికారులు తెలిపారు. ప్రస్తుతం జీజీహెచ్, మెట్టకూరు హైస్కూలులో ఏర్పాటుచేసిన ఐసోలేషన్ వార్డుల్లో 219మంది, హోమ్ ఐసోలేషన్‌లో 120మంది చికిత్స పొందుతున్నారని, 1,096 మంది ఆరోగ్యవంతంగా డిశ్చార్జ్ అయ్యారని, 36మంది చనిపోయారని డిప్యూటీ డైరెక్టర్ కాశి సత్యనారాయణ వివరించారు.

## కరోనా పరీక్షా కేంద్రాల ఆకస్మిక తనిఖీ

పుదుచ్చేరిలోని కరోనా పరీక్షా కేంద్రాలను ఆరోగ్య శాఖ మంత్రి మల్లాడి కృష్ణారావు శనివారం ఆకస్మికంగా తనిఖీ చేశారు. బాధితులకు ఇబ్బంది కలగకుండా సకాలంలో పరీక్షలు చేయాలని ఆరోగ్య శాఖ సిబ్బందికి సూచించారు. ఈసందర్భంగా ఆయన విలేకరులతో మాట్లాడుతూ పుదుచ్చేరి వ్యాప్తంగా ఉన్న యానాం, మాహే, కారైకల్, పుదుచ్చేరిల్లో కొవిడ్ పరీక్షలు వేగవంతంగా చేస్తున్నామన్నారు. పాజిటివ్ బాధితులను గుర్తించి ఐసోలేషన్‌కు తరలిస్తున్నామన్నారు. కొవిడ్ ఆసుపత్రుల్లో బాధితులకు మౌలిక సదుపాయాలు కల్పిస్తున్నామని చెప్పారు. లక్షణాలుంటే పరీక్ష చేయించుకోవాలన్నారు.